* మినీ కథ

# షాక్



* ప్రణయ్ మనోజ్

యు.డి.సి. సుబ్రహ్మణ్యంకి బల్లక్రింద ఆదాయం బాగానే వచ్చిందీరోజు. ఆ ఆనందంలో హుషారుగా వున్నాడు. ఆఫీసు పని ముగించుకొని, విజిల్ వేసుకుంటూ ఇంటికి బయలుదేరాడు. మధ్యలో 'ఇరానీ టీ స్టాల్'లో టీ త్రాగి, పక్కనున్న పూలకొట్లో మల్లెపూలు తీసుకొని ఇంటికొచ్చాడు.

"డాడీ నాకో ఇరవై రూపాయలివ్వండి" అన్నాడు పదవ తరగతి చదువుతున్న సుబ్రహ్మణ్యం కొడుకు శ్రావణ్.

ఏ కళనున్నాడో గాని వెంటనే ఇరవై రూపాయలు తీసిచ్చాడు. వాటి కోసమే ఎదురుచూస్తున్న శ్రావణ్ ఇరవై రూపాయలు అందుకొని టేబుల్ పైనున్న పుస్తకాలు తీసుకొని ఫ్రెండింటికి చదువుకోవడానికి వెళ్తానని చెప్పి వెళ్ళిపోయాడు.

"ఏవిటండి ఎంత గారాబమయితే మాత్రం వాడు అడిగిన వెంటనే ఇచ్చేస్తారా"? అంటూ విసురుగా వచ్చింది భార్య కరుణ.

వాడికి కాకపోతే ఇంకెవరికి ఇస్తామే? మన కున్నది వాడొక్కడే కదా? సరే గాని అన్నం వడ్డించు నాకు పనుంది. బైటకి వెళ్ళాలి.

భోజనం చేసి బయలుదేరిన సుబ్రహ్మణ్యం నాలుగు వీధులు దాటి ఊరికి కాస్త దూరంగా వున్న ఓ పాడుబడిన మేడ దగ్గరకు వచ్చి చుట్టూ చూసి, తనను ఎవరూ గమనించలేదని నిర్ధారించుకొని మెల్లిగా మేడెక్కాడు.

బ్లూ ఫిల్మ్ స్టార్టయినట్లుంది. అందరూ తన్మయత్వంలో చూస్తున్నారు. అంతకు ముందు ఎన్నో బ్లూ ఫిల్మ్‌లు చూసిన సుబ్రహ్మణ్యంకు ఏ ఫిల్మ్ ఇంతగా నచ్చలేదు. అంత బాగుందీ ఫిల్మ్.

ఎవరెలా పోతే నాకేం? నా పని నాది అన్నట్లు ఒక రౌండ్ కొట్టింది గడియారంలో పెద్దముల్లు. ఫిల్మ్ అయిపోయిందని చెప్పటానికి స్క్రీన్‌పై గీతాలు ఏర్పడ్డాయి. చీకటిని తన్ని తరిమివేసాయి వెలిగిన లైట్లు. సరిగ్గా... అప్పుడు చూశాడు సుబ్రహ్మణ్యం ఆ వెలుగులో తనకు ఎడమ పక్క కూర్చొన్న శ్రావణ్ని. ఎవరో చెంపపై ఛెళ్ళున చరిచినట్లనిపించింది.




చాంతిక్‌ను వాడిన తర్వాత తమ మేని రంగు కాంతివంతమైందని చాలామంది రాస్తున్నారు.

## "చాంతిక్ నిజంగానే ఒక అద్భుతం" అంటున్నారు సునీత.

"మీ ఉత్పాదన - చాంతిక్ హెర్బల్ ఫేసియల్ టానిక్‌ను నేను క్రమం తప్పకుండా వాడుతుంటాను. గతంలో నా ముఖం మీద చాలా మొటిమలు వుండేవి. ఐతే, మీ ఫేస్ ప్యాక్‌ను వాడిన తర్వాత అవన్నీ అదృశ్యమయ్యాయి! నేను మామూలుగానే చాలా అందంగా వుంటాను. మీ ఉత్పాదనను ఉపయోగించిన తర్వాత విశేషమైన అందాన్ని సంతరించుకున్నాను. నా ఫ్రెండ్స్ అందరూ నీ సౌందర్య రహస్యం ఏమిటని నన్ను అడుగుతూ వుంటారు. వాళ్ళకు నేను యిచ్చే ఒకే ఒక సలహా - చాంతిక్‌ను వాడమని! నన్ను చూసిన తర్వాత నా కాలేజ్ ఫ్రెండ్స్ చాలామంది దీన్ని వాడడం ప్రారంభించారు.

చాంతిక్ నిజంగానే ఓ అద్భుతం! నేనీ ఫేస్ ప్యాక్‌ను వాడడం కొనసాగిస్తూ, దీన్నే ఉపయోగించవలసిందిగా అందరికీ సలహా యిస్తాను."



మీకు నా ధన్యవాదాలు
ఎ. సునీత
త్యాగరాయ రోడ్, మద్రాసు*

చాంతిక్ - ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలలో శ్రేష్టమైన అన్ని షాపులలోనూ లభిస్తుంది. ధర: 50గ్రా॥ల జార్ రూ. 22/-, 100గ్రా.ల ప్యాక్: రూ 39/-, మీకు సమీపంలో ఉన్న షాప్ కోసం దిగువ పేర్కొన్న చిరునామా వద్ద సంప్రతించండి.

* ఈ ఉత్తరం ఆంగ్లంలో వ్రాయబడినది.

దర్శనా ట్రెడిషనల్ ప్రొడక్ట్స్
46, బజుల్లా రోడ్, టి. నగర్, మద్రాసు - 600017. ఫోన్: 8254790.

ఆంధ్రప్రదేశ్‌లోని మా దుకాణాలు (డీలర్ : యునిక్ ఎంటర్ ప్రైజస్, సికింద్రాబాద్. ఫోన్ : 801549)
● హైదరాబాద్ మరియు సికింద్రాబాద్: అమర్ లేడీస్, కటియవార్, షీ-నీడ్స్, నీలమ్ ఎంపోరియం, శ్రీ స్టోర్స్, కమల్ నాంపల్లి, నాంపల్లి బేంగిల్స్, నాగజ్యోతి బేంగిల్స్, ఆనందా బేంగిల్స్, జగదీష్ స్టోర్స్, శారద స్టోర్స్, విజయ్ ట్రేడర్స్ ఈవ్స్ ఎక్స్‌క్లూజివ్ ● పాతబస్తి : న్యూ సుల్తాన్ జరి ప్యాలస్, రతన్‌లాల్ బన్సీలాల్ వజీర్ ఖాన్, పంచరంగి స్టోర్స్ ● విశాఖపట్నం : కరాచీవాలా, నీలగిరీస్, విజయ్ మోహన, మేడమ్స్ ఛాయిస్, లెసరా స్టోర్స్, ధవళా మెడికల్స్ 12-4-24, అప్సర రోడ్ ఫోన్:65052 ● కాకినాడ : లిబర్టి స్టోర్స్, రాజా భవన్, సామా కలక్షన్స్, A టు Z ఎంపోరియం ● రాజమండ్రి : లక్ష్మి ఎంపోరియం, బొంబే కాస్మటిక్, ఎరుకొండ. ఫ్యాన్సీ వి.ఎస్.ఆర్. గామిని & సన్స్

Anugrah 2331/96 Mal